# వేదగిరి రాంబాబు

## కథానికలు



# వేదగిరి రాంబాబు
# కథానికలు


శ్రీ వేదగిరి కమ్యూనికేషన్స్
బ్లాక్-6, ఫ్లాట్-10, హెచ్.ఐ.జి-1
బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-500 044.
సెల్: 9391343916
www.telugukathanika.com
e-mail:vedagiri_rambabu@yahoo.com

# VEDAGIRI RAMBABU SHORT STORIES

' With the writer

| | | |
|---|---|---|
| Cover Design | : | **Sri Bapu** |
| Inside Illustrations | : | **Sri Bali** |
| Price | : | Rs. 60/- |
| First Edition | : | Oct. 14, 2012 |
| Copies available at | : | **All branches of Visalandhra**<br>**Navodaya Book distributers**<br>Opp. Aaryasamaj, Koti, Hyderabad<br>**Navayuga Book House**<br>Koti, Hyderabad |
| DTP | : | **Manu Graphics**<br>1-8-185/2, Chikkadpally<br>Hyderabad - 500 020<br>Ph: 040-27633574 |
| Printed at | : | |
| Published by | : | **Sri Vedagiri Communications**<br>HIG - I, Block-6, Flat 10<br>Baghlingampally<br>Hyderabad |

# వస్తుశిల్పాల కలనేత కళాకృతులు
# డా॥ రాంబాబు కథానికలు

శ్రేయస్కరమయిన సాహిత్యాన్ని సమాజంలో వ్యాప్తి చేయడానికీ, దీప్తి కలిగించడానికీ ఉద్యమస్థాయిలో చైతన్యాన్ని రగిలించిన విశిష్టవ్యక్తి డా॥ వేదగిరి రాంబాబుగారు. ఇటీవలి అర్ధశతాబ్దికాలంలో సాహిత్యరంగ వార్తల్లో తరచుగా వినవస్తున్న పేరు ఆయనదే; లేదా ఆయన కార్యకలాపాలకు వాహకంగా ఉపకరిస్తున్న శ్రీ వేదగిరి కమ్యూనికేషన్స్‌ది.

భారతదేశ స్వాతంత్ర్య దిన స్వర్ణోత్సవ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమి తెలుగులోని కొన్ని ఉత్తమ కథానికలను ఎంపిక చేసి, వాటిని పుస్తక రూపంలో ప్రచురించే ఉద్దేశంతో తెలుగు రచయితల కార్యగోష్ఠి నిర్వహించదలచినప్పుడు దానికి సంయుక్త ఆధ్వర్యం వహించడానికి ముందుకు వచ్చినవారు డా॥వేదగిరి రాంబాబు గారే. 'బంగారు కథలు' సంకలనం ఆ కార్యగోష్ఠికి ఫలరూపమే (ఆ సంకలనానికి సంపాదకులు: వాకాటి పాండురంగరావు, వేదగిరి రాంబాబుగారలు).

రాంబాబుగారు మౌలికంగా కథానికా రచయిత; అంతకుమించి కథానికా ప్రక్రియా ప్రియులు, ఆ ప్రక్రియా ప్రియత్వమే ఆయన్ని పత్రికా రచయితగా, సంపాదకుడిగా చేసింది. ఆకాశవాణి, దూరదర్శన్ కార్యక్రమాలకు కొన్నిటికి కర్తృత్వం, స్నాతకోత్తరస్థాయి విద్యార్థులను, పట్టభద్రులను చేసింది. ప్రముఖ కథానికా రచయిత అయిన బుచ్చిబాబుగారి పేరుమీద పురస్కారం ఏర్పాటు చేసి ఒక్కొక్క వరిష్ఠ రచయిత కథానికలను ఒక్కోపుస్తకంగా ప్రచురించేటట్లు చేసింది. వివిధ రచయితల కథానికలను సంకలనాలుగా కూర్చి కొత్త కథ, సరికొత్త కథ, వినూత్న కథ వంటి డైరెక్ట్ కథానికా సంకలనాల్ని రాంబాబుగారు ప్రచురించి సాహిత్యాభిమానుల మన్ననలందుకొన్నారు. శిరంశెట్టి కాంతారావుగారి 'మట్టి తాళ్ళ వల', కాలువ మల్లయ్యగారి 'నేలతల్లి' సింగమనేని నారాయణ కథానికలను రాంబాబుగారు ప్రచురించారు. ఎందరో వర్ధమాన రచయిత(త్రి)ల కథానకల్ని ప్రచురించారు. అంతేకాక, కథానికా ప్రక్రియ వర్ధిల్లుతున్న తీరుతెన్నులను పరిశీలించి దాని విలువను అవగాహన చేసుకొనే నిమిత్తం సదస్సులు నిర్వహించారు. సదస్సుల ప్రసంగ పత్రాలను, ప్రసంగాంశ సంగ్రహాలను పుస్తకరూపంలో ప్రచురించారు.

ఇంత కృషి చేస్తూ వచ్చిన డా॥ రాంబాబుగారికి ఓ వేళావిశేషాన శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి పేరుమీద ఏదయినా మంచిపని చెయ్యాలని బుద్ధిపుట్టింది. శ్రీపాద వ్యాసంగాలన్నిటికీ రంగస్థలమయిన రాజమహేంద్రవరంలో, కొంతకాలంపాటు వారు నివాసమున్న ఇంటికి దగ్గరలో, వారి గురుతుల్యులయిన కందుకూరి వీరేశలింగంగారి విగ్రహానికి బారెడు దూరంలో శ్రీపాదవారి నిలువెత్తు విగ్రహాన్ని నిలబెట్టి రాజమహేంద్రవర పురప్రజలకు అంకితం చేశారు రాంబాబుగారు. ఆ విగ్రహావిష్కరణనాడే శ్రీపాద సాహిత్య సమాలోచన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగు కథానికా శతజయంతి సంవత్సరంలోనే శ్రీపాదవారి విగ్రహస్థాపన జరగడం గొప్ప విశేషం. నేషనల్ బుక్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా (ఎన్‌బిటి) వారికి 'శ్రీపాద మంచి కథలు' సంపాదకత్వం వహించారు.

ఇటుమీదట గురజాడవారి 150వ జన్మదిన సంవత్సరోత్సవాలు జరపాలన్న ఆలోచన వచ్చింది రాంబాబుగారికి. ఈ ఉత్సవాలు 2011 సెప్టెంబర్ 21న విజయనగరంలో గురజాడవారి స్వగృహంలో మొదలయాయి. రాజధానినగరం నుంచి, రాష్ట్రంలోని మరికొన్ని ఇతర ప్రదేశాల నుంచి ఎంతోమంది రచయితలు, కొందరు నటులు ఆ సభలలో పాల్గొన్నారు. అటు తరవాత 2012 ఏప్రిల్ 4వతేదీన హైదరాబాదులోని త్యాగరాయ గానసభ ప్రధాన సదనంలో శ్రీ వేదగిరి కమ్యూనికేషన్స్, లేఖిని మహిళాసాహిత్య, సాంస్కృతిక సంస్థవారి సంయుక్త ఆధ్వర్యంలో గొప్ప సభ జరిగింది. వివిధ పాఠశాలల విద్యార్థులు 150మంది ఏకకంఠంగా, గురజాడవారి దేశభక్తి గీతాన్ని ఆలపించారు.దాన్ని ఆరు భాషల్లోకి అనువదింపజేసి ప్రచురించిన పుస్తకాన్ని ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారు ఆవిష్కరించారు. తెలుగువారిలో ప్రథమ ఆధునిక భాషాశాస్త్రవేత్తగా మన్ననలందుకొని చిరస్మరణీయులయిన గిడుగు వెంకట రామమూర్తిగారు 1912లో రచించిన A Memorandum on Modern Telugu గ్రంథాన్ని డా॥రాంబాబుగారు సరిగ్గా వందసంవత్సరాల తర్వాత పునర్ముద్రణ చేయగా, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక మండలి అధ్యక్షులయిన శ్రీ ఆర్.వి.రమణమూర్తిగారు ఆ సభలో ఆవిష్కరించి, ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి గారికి సమర్పించారు. ఆధునిక ప్రమాణభాషకు విద్యారంగంలో సమర్థస్థానాన్ని సమకూర్చడానికి మహోద్యమాన్ని నడిపిన గిడుగు, గురజాడలకు వారసులుగా దాన్ని కొనసాగించి సఫలులయిన ఆచార్య కృష్ణమూర్తి గారు అంతర్జాతీయ ఖ్యాతినందిన భాషాశాస్త్రవేత్తగా, సమకాలిక భారతీయ భాషా శాస్త్రవేత్తల్లో సమున్నతులుగా గత అర్ధశతాబ్దికాలంగా–చేసిన

# కృతజ్ఞతలు

అరవయ్యేళ్ళ వయసులో ఇరవై ఏళ్ల వయసునాటి ముచ్చట్లు గుర్తుకొస్తున్నాయి. బందరులో నవ కళాటాకీస్ ఎదురుగా వున్న పార్క్‌లో ప్రతీ సాయంత్రం సింగరాజు రామచంద్రమూర్తి ఆదివిష్ణు, విహారి, శాలివాహన, యర్రంశెట్టి శాయి, చందుసోంబాబు, పిశుపాటిఉమామహేశ్వరం లాంటి వాళ్ల సరసన నేనూ చేరుతుండేవాణ్ణి. అక్కడే నాలో సాహితీబీజం పడింది.

ఆ విత్తనం ఎంత బలమైందంటే కథా రచయితగా నన్ను మార్చడంతో బాటు కథానికా ప్రక్రియలపట్ల విశేషాభిమానాన్ని పెంచింది.

ఫలితం మీ అందరికీ తెలిసిందే! నేను కథానికా రచయితగా మారి వస్తుపరంగా శిల్పపరంగా వైవిధ్యమున్న ఎన్నో కథానికల్ని రాయగలగడం కథానికాభివృద్ధికి 1విశేషకృషి సల్పగలగడం. ఇంతవరకూ ఆరు కథానికా సంపుటాలొచ్చాయ్ ఇది ఏడవది!

కథానికా రచనలో నాకు అభ్యాసం చేసిన ప్రముఖ రచయిత, కవి విహారిగారికి ఈ చిరు గ్రంథాన్ని అంకితం చేస్తున్నాను. కథానికా రచయితగా నేను పెరగడానికి కారణమైన మరో ప్రముఖ రచయిత యర్రంశెట్టి శాయి గారికి ఈ సందర్భంలోనే వేదగిరి రాంబాబు పరిశోధనలు అనే గ్రంథాన్ని అంకితం చేస్తున్నాను.

నామీద అభిమానంతో ముందు మాటలతో తమ ఆశిస్సులు అందజేసిన ప్రముఖ కథానికా రచయితలు మునిపల్లెరాజు, డా॥పోరంకి దక్షిణామూర్తి, వీరాజీ, బాలిగార్లకు, నా హృదయ ముఖచిత్రం వేసిన బాపుగారికి నాహృదయపూర్వక కృతజ్ఞతలు.

డి.టి.పి. చేసిన భాస్కర్‌గారికి, 'మన ఆరోగ్యం' నరసారెడ్డిగారికి, నా కథానికల్ని చదువుతున్న మీ అందరికీ వీటిని తమ పత్రికలలో ప్రచురించిన సంపాదకులకు ధన్యవాదాలు.

14-10-2012 **- వేదగిరి రాంబాబు**

# కథాక్రమం బెట్టిదనిన...


| | కథానిక | పుటలు |
|---|---|---|
| 1. | ఇరుకు | 1–7 |
| 2. | కథకాని కథ | 8–13 |
| 3. | అద్దంలో బింబం | 14–21 |
| 4. | ఎంతెంతదూరం | 22–33 |
| 5. | తేడా | 34–37 |
| 6. | కసి | 38–43 |
| 7. | అస్పష్ట ప్రతిబింబాలు | 44–51 |
| 8. | వీక్‌పాయింట్ | 52–59 |
| 9. | రెండు ఒకటైన వేళ | 60–67 |
| 10. | లక్ష్యం | 68–73 |
| 11. | అనగనగా | 74–79 |
| 12. | భయం | 80–85 |
| 13. | చావలేదని చెప్పడానికే బ్రతికున్నా | 86–92 |
| 14. | ఇదినిజం | 93–98 |
| 15. | సంస్కరణ | 99–103 |
| 16. | అశ్వత్థామ హతఃకుంజరః | 104–107 |
| 17. | అర్ధాంగి | 108–113 |
| 18. | ఉప్పెన | 114–120 |
| 19. | తల్లి | 121–127 |
| 20. | గొప్ప దానం | 128–134 |


ఇరుకు
Bali

ఇరుకు..

రైల్వేప్లాట్‌ఫారమంతా పాసెంజర్లతోనూ, సెండాఫ్ ఇచ్చే వాళ్ళతోనూ, కాఫీ, టీ అమ్మేవాళ్ళతోనూ–నేలమీద ఇసుక వేస్తే రాలనంత ఇరుకుగా ఉంది.

రైల్ ఎక్కేవాళ్ళు, దిగేవాళ్ళు! పద్మవ్యూహంలోకి చొచ్చుకుపోతున్నట్లు నెట్టుకుపోతున్నారు. బండి కదిలితేనే ఈ ప్లాట్‌ఫారమ్ జనసంద్రం పల్చనయ్యేది.

మా ఆవిడ రమని బండెక్కించడానికి వచ్చిన నేను ఈ జనాల మధ్య ఇరుకులో కూరుకుపోక తప్పలేదు.

బండి కదిలితే బాగుండునన్న నా ఆలోచనని పసిగట్టేడా అన్నట్లు–

గార్డువిజిల్ ఊదాడు.

"ఇలా దగ్గరకు రండి" కిటికీ దగ్గరకి జరుగుతూ పిల్చింది రమ. అన్ని కంపార్ట్‌మెంట్స్ కిటికీల దగ్గర జనం గుంపులుగా ఉండడంతో బాగా ఇరుకుగా ఉంది. ఆ ఇరుకులోనే జారబడ్డాను, కిటికీకి దగ్గరగా వెళ్ళడానికి.

"ఎలాగూ నేను లేనుగదాని మీరు రోజూ సీతాఫలమండి వెళ్ళి, మీ ప్రకాశరావు, ధనకోటి, నాగభూషణం, సత్యన్నారాయణల్తో కల్సి అర్ధరాత్రి వరకూ పేకాడుతూ కూర్చోండి" నెమ్మదిగా అంది

"ఛ.. ఛ.. రోజూ పేకాటెందుకాడ్తాను?"

"కాఫీల్తో కాలక్షేపం చేస్తూ భోజనం మానేయండి."

"…. …"

"నే నొచ్చేసరికి మీ ఆరోగ్యం పూర్తిగా పాడుచేసుకోండి."

"…. …"

"ఏఁవిటి! మాటపలుకూ లేకుండా అలా బెల్లంకొట్టిన రాయిలాగా నిలుచుండిపోయారు! నేను మాట్లాడుతున్నది మీతోనే!"

"నేనేం మాట్లాడేది? నేను మళ్లీ నోరుమెదపకుండా అన్ని విషయాలూ నువ్వే మాట్లాడేస్తుంటేను."

"ఛ.. ఛ... మీరు నోరు మెదపకుండా మిమ్మల్నేమంటున్నానండి, అనవసరంగా కాఫీల్తాగుతూ భోజనం చేయకుండాను, నిద్దర లేకుండా పేకాటాడి – ఆరోగ్యం పాడుచేసుకోవద్దంటున్నాను అంతే!"

"చూడు రమా! మన పెళ్ళై సంవత్సరం కావస్తోంది. అంతే! అంతకుముందు నువ్విలా చెప్పలేదని నా ఆరోగ్యం కాస్తా పాడుచేసుక్కూర్చున్నానా నీ పిచ్చిగాని."

"ఏదో నా గొడవనాది."

"అద్సరేగాని ఇది నా ఆజ్ఞనుకో, లేకపోతే అభ్యర్థననుకో, ఇంకా మరేమైనా అనుకో – నువ్వు మాత్రం పాటించాలి."

"ఏంవిటి?"

"నువ్వు మీవూరెళ్లింతర్వాత ఆ బాబూరావ్–మీ ఫామిలీ ఫ్రెండ్–రోజూ మీ ఇంటికొచ్చి హస్కుకొట్టి పోతూంటాడు చూడు! అతన్తో నువ్వు మాట్లాడ్డం నాకిష్టంలేదు"

"...... ..... ....."

"మాట్లాడవేం..? నేను మాట్లాడవద్దని చెప్తున్నది–నాతోకాదు, అతన్తో.."

"అలాగే"

"విశేషాలున్నా లేకపోయినా రోజు విడిచి రోజు ఉత్తరాలు రాస్తూండు" రమ చేతినందుకుని నొక్కుతూ అన్నాను.

రైలు కదిలింది.

"మీ ఆరోగ్యం జాగ్రత్త! పదిహేను రోజుల్లో తిరిగొచ్చేస్తాను..."

బండి స్పీడందుకుంది.

రమ కిటికీలోంచి తల బైటికి పెట్టి చెయ్యూపసాగింది. ఆమె కళ్లు నీళ్లతో నిండిపోయాయ్.

జనం తోసేస్తున్నారు. చిరాగ్గా ఉంది. రమ కన్పించేంతవరకూ చెయ్యూపుతూ అలాగే నిల్చుండిపోయాను.

మా పెళ్లయి సంవత్సరం కావస్తోంది. ఈ సంవత్సర కాలంలో ఒకళ్లని విడిచి మరొకళ్ళం ఇంతవరకూ ఒక్కరోజు కూడా గడపలేదు. రమని భార్యగా పొందడం నిజంగా నా అదృష్టం. గుణం విషయంలో ఏమిటి, అందం విషయంలో ఏమిటి–ఏ

విషయంలో చూసినా ఆమె నాకన్నా మిన్నేనేమోననిపిస్తుంది.

దాదాపు పదిహేను రోజులవరకూ మళ్లీ ఆమెని చూట్టానికి పడదు. ఆఫీసుకి శలవుపెట్టడాన్కి వీలవలేదుగాని లేకపోతే నేనూ ఆమెతోనే బయల్దేరేవాడ్ని.

మనసంతా అదోలా వుంది.

నెమ్మదిగా బయల్దేరాను.

"రాజూ..." ఎవరిదో పరిచయమైన గొంతు వినిపించడంతో వెనక్కి తిరిగాను.

రూప!

ఆశ్చర్యపోయాను.

ఆమె గబగబా నా వేపే వస్తోంది!

దాదాపు మూడు సంవత్సరాలవుతోంది, ఆమెను చూసి. తిరిగి ఇవాళ హఠాత్తుగా ఇక్కడ చూట్టం నాకు ఆశ్చర్యంతోఃపాటు లోలోపల ఆనందాన్ని కూడా కలిగించింది. ఇప్పటికీ ఆమెలో ఏమంత మార్పు లేదు. కొంచెం లావయింది. అంతే!

"ఏమిటీ! అలా చూస్తున్నావ్! నన్ను గుర్తుపట్టలేదా?" నవ్వుతూ అడిగింది రూప. సర్దుకుని చూపుల్ని ఆమె ముఖమ్మీంచీ పక్కకి మరల్చాను.

అదే నవ్వు. కోర్కెల్ని రేకెత్తించే నవ్వు! ఇప్పటికీ ఆమె నవ్వులో కూడా ఏ మాత్రం మార్పు లేదు!

"అబ్బే! దాదాపు మూడు సంవత్సరాల తర్వాత అనుకోకుండా ఇక్కడ కన్పించేసరికి.." తడబడ్తూ అన్నాను.

"నీకే కాదు అనుకోకుండా నిన్ను చూసే సరికి నాకూ ఆశ్చర్యం వేసింది" ఆమె మాటల ధోరణి కూడా మారలేదు. ఆమెలో వున్న ఆ కలుపుగోలు తనమే ఆమెలో వున్న ప్రత్యేక ఆకర్షణ!

ఆమె పక్కనే నిలుచునున్న యువకుడి వంక జూశాను!

కొంపదీసి అతను ఆమె భర్త కాదుకదా!

నాకా ఆలోచన వచ్చేసరికి వళ్లు జలదరించింది.

'అలా కావడాన్కి ఎంత మాత్రమూ వీల్లేదు' నా మనసు ఘోషించ సాగింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2125**

* * *